
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 సెప్టెంబరు 2023



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

కడప : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి.అంజద్‌బాషా అన్నారు. శుక్రవారం స్థానిక ఉప ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఏ ఆరోగ్య సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొని వస్తే తగు పరిష్కారిస్తామని పేర్కొన్నారు. కడప నగరం రామరాజుపల్లికి చెందిన షేక్ బీబీజాన్, సగిలి మేరమ్మ, షేక్ జీవలి, షేక్ మబూ షరీఫ్, అమ్మ నమ్మలు తమకు వినికిడి యంత్రాలు అవసరమని ఉపముఖ్యమంత్రిని ఆశ్రయి ంచగా ఆయన వెం టనే స్పందించి వారికి వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ మహ మ్మద్ షఫీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బం గారు నాగయ్య యాదవ్, నాయకులు నార పరెడ్డి సుబ్బారెడ్డి, రిజ్వాన్, శివా రెడ్డి, రాజా, శ్రీరాములు లబ్ధిదారులు పాల్గొన్నారు.

హామీల అమలేదీ?





జిల్లా అభివృద్ధి సాకారానికి నోచుకోవడం లేదు. 2019లో ప్రతిపక్ష నాయకుని హోదాలో చేపట్టిన పాదయాత్ర సందర్భంగా జిల్లా అభివృద్ధికి ఇచ్చిన హామీలు, ముఖ్యమంత్రి హోదాలో చేసిన శంకుస్థాపనల వరకు నిధుల విడుదల, పెండింగ్ పనుల కారణంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. కడపలో నాలుగు ప్రధాన రహదారుల విస్తరణ పనులకు నిధుల కొరత వెంటాడుతోంది. కడప నగరంలో నాలుగు స్ట్రోమ్‌వాటర్ డ్రెయిన్లు, ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ ఏర్పాటు, జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ సేవలు, చెన్నూరు చక్కెర పరిశ్రమ పునరుద్ధరణ హామీలు అమలుకు ఆమడదూరంలో నిలిచింది. రూ.454 కోట్ల జిజిహెచ్ బోధనాస్పత్రి, సైక్రియాటిక్, కేన్సర్‌బ్లాక్, సూపర్ స్పెషాలిటీ బ్లాక్ పనులు, కొప్పర్తి పైప్‌లైన్ పనులు, హజ్‌హౌస్ పెండింగ్ పనులు, గోపవరంలో సెంచూరి ప్లై వుడ్స్ పరిశ్రమలు, జిందాల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, ఒంటిమిట్ట చెరువులో జాంబవంతుని విగ్రహం ఏర్పాటు వంటి పనులు అడుగు ముందుకుపడలేదు. శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటిస్తున్న నేపథ్యంలో కథనం...

అటకెక్కిన చక్కెర పరిశ్రమ హామీ

కదలని జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 పనులు

సాగుతున్న...సూపర్ స్పెషాలిటీ పనులు

సాకారానికి నోచని ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ

నేడు ఇడుపులపాయకు సిఎం జగన్ రాక

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. చెన్నూరు చక్కెర పరిశ్రమ పునరుద్ధరణ, జెఎస్‌డబ్ల్యూ కంపెనీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనుల వరకు ఆశించిన కదలిక కనిపించడం లేదు. చక్కెర పరిశ్రమ పునరుద్ధరణకు మూడు కమిటీలు ముచ్చగా సర్వే చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. పునరుద్ధరణ పనులకు రూ.60 కోట్లను విడుదల చేయడంలో మీనమేషాలు లెక్కిస్తోంది. 2007లో రూ.72 కోట్లతో కడపలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు అటకెక్కాయి. 2015 నాటికి రాంకీ కాంట్రాక్టు సంస్థ 68 శాతం పనులు పూర్తి చేసింది. ఇరిగేషన్, ఆర్అండ్‌బి శాఖల అవాంతరాల నేపథ్యంలో చేతులెత్తేసింది. టిడిపి సర్కారు 2018లో హైదరాబాద్‌కు చెందిన శ్రీసాయి కన్‌స్ట్రక్షన్ కంపెనీకి 108.41 కోట్లతో భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ కాంట్రాక్టును దక్కించుకున్నప్పటికీ ఎటువంటి స్పందన లేకుండా పోయింది.

సా..గుతున్న రహదారి విస్తరణ



కడప నగరంలో రూ.305 కోట్లతో అన్నమయ్య సర్కిల్, గోకుల్‌లాడ్జి సర్కిల్, మాసాపేట సర్కిల్, వైజంక్షన్ సర్కిల్‌లోని రహదారుల విస్తరణ పనులు సా...గుతుండడం ఆందోళన కలిగిస్తోంది. రూ.70 కోట్ల విలువైన స్ట్రోమ్‌డ్రెయిన్‌ల ఏర్పాటు హామీ ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రతి ఏటా కురుస్తున్న వర్షాల ధాటికి నగరం మునుగుతోంది. కడపలో స్ట్రోమ్ డ్రెయిన్ కాల్వల ఆక్రమణలను తొలగించి విస్తరణ పనులు చేపట్టడానికి ఇచ్చిన హామీ నిధులు లేక నీరోడుతోంది.

నత్తనడకన సూపర్ సేవలు

జిల్లా కేంద్రంలోని సూపర్‌స్పెషాలిటీ భవన నిర్మాణ పనులు సాకారానికి నోచుకోవడం లేదు. రూ.60 కోట్ల బిల్లుల చెల్లింపుల్లో జాప్యమే కారణమని తెలుస్తోంది. రూ.454 కోట్ల విలువ కలిగిన రిమ్స్ బోధనాస్పత్రి, కేన్సర్, సైక్రియాటిక్, సూపర్‌స్పెషాలిటీ పనులు సా..గుతూనే ఉన్నాయి. ఎప్పటికి పూర్తవుతాయో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది.



రూ.345 కోట్లతో కూడిన ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ పనులకు మోక్షం లభించలేదు. ఫలితంగా యూనివర్శిటీ నిర్మాణం ఎప్పటికి సాకారమవుతుందో తెలియని దుస్థితి దాపురించింది. రూ.12 కోట్లతో కూడిన హజ్‌హౌస్ పెండింగ్ పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియడం లేదు. నిధుల లేమి కారణంగా సకా లంలో పూర్తి చేయడంపై సందేహం నెలకొంది.

దిక్కులేని కొప్పర్తి

ఆసియాలోనే అరుదైన పారిశ్రామికవాడ కొప్పర్తి.



రూ.150 కోట్ల విలువ కలిగిన కొప్పర్తి పారిశ్రామికవాడ నీటి సరఫరా పైప్‌లైన్ సదుపాయం సాకారానికి నోచుకోవడం లేదు. పరిశ్రమల ఏర్పాటుకు నీటి కొరత కారణంగా పారిశ్రామిక పురోగతి వెనకడుగు వేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. కొప్పర్తిలోని వైఎస్ఆర్ క్లస్టర్లలో ఏర్పాటు చేసిన పరిశ్రమలు ఎప్పటికి కార్యకలాపాలు సాగిస్తాయో తెలియడం లేదు. కడప, ప్రొద్దుటూరు పాల పరిశ్రమల కార్యకలాపాలు ఆశించిన రీతిలో సాగడం లేదు. ప్రొద్దుటూరులో మూలనపడిన పాలపరిశ్రమ ఆస్తుల తనఖా పెట్టిన నేపథ్యంలో సుమారు రూ.90 కోట్లు చెల్లింపులకు నోచుకోకపోవడం లేదు. జగనన్న పాలవెల్లువ వంటి పథకంలో భాగంగా పునరుద్ధరణ కార్యకలాపాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రూ.12 కోట్లతో కూడిన బుగ్గవంక ప్రహరీకి ఇరువైపులా రహదారి నిర్మాణ పనులు ఆశించిన రీతిలో సాగలేదు. బ్యూటిఫికేషన్, లైటింగ్ సిస్టమ్ వంటి పనులు ఎప్పుడు ఏర్పడతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది.

కొలిక్కిరాని జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2

జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 కోల్డ్‌స్టోరేజీ నుంచి ఎప్పుడు పడతాయో తెలియడం లేదు.



జిఎన్ఎస్ఎస్ ఫేజ్-1లో భాగమైన సర్వరాయసాగర్, వామికొండ రిజర్వాయర్లు ఎప్పటికి సాకారమవుతాయో తెలియడం లేదు. ఇటీవల జిల్లా నీటిపారుదలశాఖ రూ.212 కోట్లతో కూడిన ప్రతిపాదనలు పంపించినప్పటికి పాలనాపరమైన అనుమతుల మంజూరు కోసం నిరీక్షించాల్సి వస్తోంది. రూ.82 కోట్లతో కూడిన మైలవరం రిజర్వాయర్ ఆధునికీకరణ ప్రతిపాదనలకు మోక్షం లభించడం లేదు.

సిఎం పర్యటన ఇలా..

వేంపల్లె : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శనివారం మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి విచ్చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కీ.శే. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురష్కరించుకొని గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో కడప విమానాశ్రయానికి 10.30 గంటలకు చేరుకొని అక్కడ నుండి హెలికాప్టర్‌లో ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి చేరుకుంటారన్నారు. ఉదయం 11గంటలకు వైఎస్ఆర్ ఘాట్‌కు చేరుకొని వైఎస్ఆర్ సమాధికి ఘనంగా నివాళులర్పిస్తున్నారు. ఘాట్ వద్ద అరగంట పాటు ప్రత్యేక ప్రార్థనలు చేసి అక్కడ నుంచి వ్యవసాయ క్షేత్రంలోని గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. గెస్ట్ హౌస్ లో అరగంట పాటు విశ్రాంతి తీసుకొని తిరిగి 12.10 గంటలకు ఇడుపులపాయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుని వైసిపి నాయకులను కలిసి వారితో సమస్యలు అడిగి తెలుసుకున్న తర్వాత హెలికాప్టర్‌లో కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి గన్నవరం ఎయిర్ పోర్ట్ కు ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెళ్లనున్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప అర్బన్



లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ విజయ్ రామరాజు

రైతు చల్లగా ఉంటేనే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటు పడుతోందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి కౌలు రైతులకు పిఎం కిసాన్ 'వైఎస్ఆర్ రైతు భరోసా' 5వ ఏడాది మొదటి విడత ఆర్థిక సాయంతో పాటు, 2023 మే- జూన్ మాసాలకు సంబంధించి పంటల నష్టానికి ఇన్ పుట్ సబ్సిడీ మొత్తాన్ని.. కంప్యూటర్ బటన్ నొక్కిరైతుల ఖాతాలకు నేరుగా బదిలీ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుంచి కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు, నగర మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీలు రామచంద్రా రెడ్డి, రమేష్ యాదవ్, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కలెక్టర్ అతిథులతో కలిసి జిల్లాలో పిఎం కిసాన్ 'వైఎస్ఆర్ రైతు భరోసా' జిల్లాలో1767 మంది రైతులకు గాను రూ. 1,32, 52,500 లతో పాటు 1,435 మంది రైతులకు రూ.2.026 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో రైతులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ ఇంకా అర్హత ఉండీ 'వైఎస్ఆర్ రైతు భరోసా' పథకం లబ్ది ఇంకను పొందని వారుంటే సంబంధిత వార్డు లేదా గ్రామ వాలంటీర్లను, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను, మండల వ్యవసాయ అధికారిని గానీ సంప్రదించాలన్నారు. ఆర్‌బికెలలో నిరంతరం రైతులకు సలహాలు సూచనలు అందేలా కాల్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, ఉద్యానశాఖ డిడి రాజీవ్ మైఖేల్, వ్యవసాయశాఖ ఎడిలు అనుబంధ శాఖల అధికారులు, లబ్దిదారులయిన రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు రద్దు చేయండి : సిపిఎం

సచివాలయాల్లో వినతి పత్రాలు అందజేత

ప్రజాశక్తి- కడప అర్బన్



బద్వేలు : సచివాలయం అధికారికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజానీకం ఆగ్రహానికి గురికాకముందే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల అదనపు బారాల్ని రద్దు చేయాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని వివిధ వార్డు సచివాలయ అడ్మిన్‌లకు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ సామాన్య ప్రజానీకం విద్యుత్ ఛార్జీల అదనపు భారాన్ని భరించలేక అష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో విద్యుత్ కోతలను అరికట్టి సక్రమంగా విద్యుత్తు పంపిణీ జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ నగర్‌లో ఇంటిపై హై టెన్షన్ విద్యుత్ వైర్లు వెళ్తున్నాయని, వీటిని విద్యుత్ అధికారులు పక్కకు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. 46వ డివిజన్లో విజయనగర్ కాలనీలో రోడ్లు, డ్రెయినేజీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులో వస్తున్న పరిశ్రమల్లో నగరంలో స్థానికంగా చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా అవసరమైన చర్యలు అధికార యంత్రాంగం తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 4న కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్నామన్నారు. ఆందోళనకు ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు, ఫారుక్ హుస్సేన్, ఎం. ఆర్. నాయక్, జమీల, సీనియర్ నాయకుడు వెంకటాద్రి, గోవిందు, వెంకటసుబ్బయ్య, మహమ్మద్ గౌస్, యూసఫ్ అలీ ఖాన్, రఫీ, మున్నా పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** పట్టణంలోని ఆయా వార్డు సచివాలయ అడ్మిషన్లకు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి వీరనాల శివ నారాయణ, నాయకులు మోరగుడి దాసు, దాసరి విజయ్ సిపిఎం బాషా, సురేష్, కళ్యాణ్ మున్నా పాల్గొన్నారు. **బద్వేలు :** స్థానిక 18వ వార్డులో సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలని సచివాలయం అధికారి ముద్దుకృష్ణకు సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చాంద్ బాషా , సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యురాలు మోక్షమ్మ, సిపిఎం నాయకులు బాల స్వామి, రవి, షరీఫ్, చెన్నయ్య, సిపిఎం మహిళా నాయకురాలు కైరున్ బి, మల్లేశ్వరమ్మ , ఫాతిమా , మాధవి , 18 వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సూట్ రద్దుకు ప్రత్యేక చర్యలు

- రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే

ప్రజాశక్తి - సింహాద్రిపురం



కమిషనర్‌ను సన్మానిస్తున్న రైతులు

చీనీకాయల కొనుగోలులో సూట్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పండే పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గురజాల గ్రామంలో వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చీని రైతులు, వ్యాపారస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీనీ రైతులు సూట్ కారణంగా 25 శాతం వ్యాపారులకు ఉచితంగా ఇవ్వడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. నియోజవర్గంలోని చక్రాయపేట మినహా అన్ని మండలాలలోని 15 గ్రామాలను హైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సూటు నిర్మూలనకు చర్యలు చేపడు తున్నా మన్నారు. నాణ్యమైన చీని కాయలకు మంచి ధరలు లభించేందుకు గ్రేడింగ్ మిషన్ సైతం త్వరలోనే రైతులకు అందుబాటులో ఉంచుతామన్నారు. వ్యాపారులు ఎవరైనా సూట్ తీసుకుంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం రైతులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.

ప్రజలకు అండగా మానవ హక్కుల సంఘం

పోరుమామిళ్ల టౌన్ : ప్రజలకు ఏ ఇబ్బందులొచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులకు తెలియజేసి న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నానని అఖిలభారత మానవ హక్కుల సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మానవ హక్కుల సంఘాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మానవ హక్కుల సంఘాల పేరుతో అధికారులను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడంపై అధికారులు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న,సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు, పబ్లిసిటీ ఆఫీసర్ ఫణిరావు, జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నల్సాపై న్యాయ విజ్ఞాన సదస్సు

కడప : అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎం. ప్రదీప్‌కుమార్ సూచనల మేరకు శుక్రవారం డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో కడప నగరంలోని సంధ్యా సర్కిల్, రైతు బజార్‌లో నల్సా (అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ సేవలు) పథకం 2015 పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ శ్రమ కార్డుల గురించి, భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి, వైఎస్ఆర్ బీమా నమోదు, ఆయుష్మాన్ భారత్, పీఎం శ్వనిధి, మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు లో వివరించారు.

ఓటర్లను మోసం చేసేందుకే గ్యాస్ ధర తగ్గింపు

కడప : ఓటర్లను మోసం చేసేందుకు బిజెపి రూ.200 ధర గ్యాస్ సిలిండర్ మీద తగ్గించారని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య విమర్శించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లలో ఏ రోజు గ్యాస్ ధర తగ్గించని బిజెపి ఇప్పుడు రాబోయే ఐదు రాష్ట్రాల ఎలక్షన్లను చూసుకొని ఓటర్లను ప్రభావితం చేసి వారిని ప్రసన్నం చేసుకోవడానికి ఇలాంటి జిమ్మిక్కులు చేస్తుందన్నారు. రూ. 450 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను ప్రస్తుతం రూ. 1200 చేశారని చెప్పారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

మండల పరిధిలోని ఆర్ఎన్‌వై కాలనీలో ఖాళీగా ఉన్న మినీ అంగన్వాడీ టీచర్ (ఎస్‌టి), ఇందిరానగర్-1 హెల్పర్ (ఒసి), అలాగే ఇందిరానగర్-2లో హెల్పర్ (ఎస్‌టి) పోస్టులు ఖాళీలున్నాయని, అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సూపర్‌వైజర్ శ్రీదేవి ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 8 ఐసిడి ఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు. 13న ఇంట ర్వ్యూలుంటాయని తెలిపారు.


రెగ్యులర్ ఆర్‌బికె అధికారిని నియమించాలి

చింతకొమ్మదిన్నె: మండలంలోని కులుమూలపల్లెలో ఉన్న రైతు భరోసా కేంద్రానికి రెగ్యులర్ అధికారి నియమించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రైతు భరోసా కేంద్రం వద్ద ఆయన రైతులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఇన్‌ఛార్జిని నియమించడంతో విధులకు డుమ్మా కొడుతున్నారని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు నెల కొనడంతో రైతులు ఈ క్రాఫ్ చేయాలని కోరుతున్నా పట్టిం చుకోవడం లేదని వాపోయారు. జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, వేసిన పంటలన్నీ ఎండుతున్నాయని, ఈ క్రాఫ్ చేయాలని అధికారిని రైతులు కోరుతున్నా నిర్లక్ష్యం వహిస్తున్నారని, పైగా సెలవుల్లో ఉన్నాయని పేర్కొన్నారు. కనీసం ఇన్‌ఛార్జిని నియమించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని వాపోయారు. ఈ విషయాన్ని పలుమార్లు రైతులు మండల వ్యవసాయాధికారి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకుని కులుమూలపల్లె ఆర్‌బికెకు రెగ్యులర్ అధికారిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తా

పోరుమామిళ్ల టౌన్ : పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని తనని ఇచ్చిన పదవిని పవిత్రంగా భావించి పని చేస్తానని రాజీవ్‌బాషా అన్నారు. వైయస్సార్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాలు అందుకున్న తర్వాత శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తన మీద నమ్మకం ఉంచి పదవీ బాధ్యతలు అప్పజెప్పినందుకు సహకరించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డికి , వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త రిజిస్ట్రేషన్ విధానం వల్ల నష్టాలే ఎక్కువ



మాట్లాడుతున్న మధురెడ్డి

కడప : కొత్త రిజిస్ట్రేషన్ విధానం వల్ల చాలామంది జీవనోపాధిని కోల్పోతారని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెన్నపూస మధు రెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హక్కుదారుని సంతకం, వేలిముద్ర లేకుండానే ఆధార్ నంబర్‌తో ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేస్తే మోసాలు ఎక్కువ జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగిపోయిన ఈ సమయంలో పట్టాదారుని సంతకం లేకుండానే రిజిస్ట్రేషన్ ప్రాసెస్ పూర్తి చేసే విధానాన్ని గవర్నమెంట్ తీసుకురావడం వల్ల లబ్ధిదారులు మోసపోయే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వం కొత్త రిజిస్ట్రేషన్ పద్ధతి వలన ఎంతో మంది డాక్యుమెంట్ రైటర్లు మరి ఎంతోమంది ప్రత్యక్షంగా పరోక్షంగా నష్టపోతారని ఆయన అన్నారు.

వైవీయూ ఇసి మెంబర్‌గా ముబీనా బేగం



కడప అర్బన్ : యోగివేమన యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా అల్ హబీబా విద్యాసంస్థల డైరెక్టర్ పఠాన్ ముబీనా బేగంను నియమిస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి జె.శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. పఠాన్ మొబీనా బేగం ఈ పదవిలో మూడు సం వత్సరాల పటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్తర్వులో పేర్కొంది. యోగి వేమన యూ నివర్సిటీ చరిత్రలో ఒక ముస్లిం మహిళను యూనివర్సిటీ యొక్క అత్యున్నత విధానపరమైన నిర్ణయలు తీసుకునే పాలకమండలిలో సభ్యురాలిగా నియమించడం ఇదే మొట్టమొదటిసారి కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి తనను పాలక మండలిలో సభ్యురాలిగా నియమించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

వైవీయూ అభివృద్ధికి కృషి : డాక్టర్ ప్రమోద

యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా తనకు అవకాశం కల్పించిన సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని ప్రముఖ గైనకాలజిస్ట్, ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.ప్రమోద అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైవీయూ పాలకమండలి సభ్యులుగా నియమితులై, ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ ప్రమోదకు పలువురు పుర ప్రముఖులు, వైద్యులు, సురక్ష హాస్పిటల్, మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పూల మాలలు వేసి, పూల బొకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

వైవీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను తొలగించాలి

కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి బామ్మర్ది ఇసి సురేంద్ర రెడ్డిని వెంటనే బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పీజీలు, పీహెచ్‌డిలు, సెట్, నెట్‌లు పూర్తిచేసుకుని అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తూ ఉంటే అన్ని నిబంధనలకు తుంగలో తొక్కి అక్రమ పద్ధతిలో కేవలం ముఖ్యమంత్రి బామర్ది అనే అర్హతతో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఇసి సురేంద్రనాథ్‌రెడ్డిని నియమించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిడియస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.రాజేంద్రప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంటరీజిల్లా ఉపాధ్యక్షులు పి.భరత్ కుమార్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, పిఎస్‌యు జిల్లా కార్యదర్శి సి.పి.నాగేంద్ర, డివైఎఫ్ఐ నగర అధ్యక్షుడు ఎస్.షాకీర్ హుస్సేన్, నిరుద్యోగ పోరాట సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, విద్యార్థి యువజన సంఘాల నాయకులు గణేష్,బాబు, విజయ్, మునేశ్వర్, కిరణ్, సందీప్, శ్రీనాథ్, గౌస్, మనోజ్ పాల్గొన్నారు.

ఘనంగా పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మన్సూర్ అలీఖాన్

కడప అర్బన్: సీనియర్ ఆడిటర్, ప్రముఖ సంఘ సేవకులు, హిందూపూర్ పార్లమెంట్ మాజీ ఇన్‌ఛార్జి లయన్ పి. ఖాసిం ఖాన్ కుమారుడు పఠాన్ లయన్ మన్సూర్ అలీ ఖాన్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలువురు అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మన్సూర్‌అలీఖాన్ పలు అనాథ శరణాలయాలలో పండ్ల పంపిణీ, భోజనం ప్యాకెట్లు, హరీమ్స్ లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నగర ప్రముఖులు మాట్లాడుతూ నిస్వార్థ సేవను కొనసాగిస్తూ పలువురే మనలను పొందిన మన్సూర్ అలీ ఖాన్ భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కరోనా సమయంలో ప్రజలకు ఖాసిం ఖాన్ పేదలను ఆదుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జమీల్, తాహిరు, తారీక్, జియావుద్దీన్, తన్వీర్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఎల్ఐసి బీమా వారోత్సవాలు ప్రారంభం

కడప అర్బన్ : ప్రతి భారతీయుడికి ఒక ఎల్ఐసి పాలసీ అందించే లక్ష్యంతో పని చేస్తున్నామని, 13 లక్షల మంది ఏజెంట్లు, 98 వేల మంది సిబ్బంది ఎల్ఐసి 67వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కర్తవ్యంలో పునరంకితులం అవుతున్నామని ఎల్ఐసి కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ కడప డివిజనల్ కార్యాలయ ఆవరణలో బీమా వారోత్సవాలను ప్రారంభిస్తూ తెలిపారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి 36 కోట్ల వ్యక్తిగత, సామూహిక పాలసీదారులకు సేవలందిస్తోందని అన్నారు. 23 సంవత్సరాలుగా తీవ్రమైన ప్రయివేటు పోటీ ఉన్నా, దేశ ప్రజల చెరగని విశ్వాసం కారణంగా 72 శాతం వాటాతో ఇన్సూరెన్స్ వ్యాపారంలో ఎల్ఐసి మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోందని అన్నారు. ఎల్ఐసి రూ.3,42,576 కోట్లు చెల్లించి, 98.60శాతం మేర డెత్ క్లెయిమ్‌లు, 92.65 శాతం మేర మెచ్యూరిటీ క్లెయిములు చెల్లించి గత ఆర్థిక సంవత్సరంలో రికార్డు సృష్టించిందని అన్నారు. ఈ ఏడాది జూన్ 30 త్రైమాసికం నాటికి ఎల్ఐసి రూ. 46 లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉందని, రూ.9543 కోట్ల లాభాలు సాధించిందని అన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్‌రావు, మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, ఆనందరావు, సిబ్బంది సంఘాల ప్రతినిధులు ఎల్లారెడ్డి, సంజయ్, రఘు నాథరెడ్డి, సుధీకర్, రెడ్డి భాస్కర్, జయ భారత రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నేడు, రేపు సిఐటియు జిల్లా వర్క్ షాప్

కడప అర్బన్ : సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్క్ షాప్ ఈనెల 2, 3 తేదీలలో పాత బస్టాండ్ వద్ద ఉన్న సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులరెడ్డి, మనోహర్, కోశాధికారి లక్ష్మీదేవి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్ షాప్‌కు ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని రంగాల నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు ఉదయం 10:30 గంటలకు సిఐటియు కార్యాలయానికి చేరుకోవాలని తెలిపారు.

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తా : 'మేడా'

ఒంటిమిట్ట (సిద్ధవటం) : మండలంలో నెలకొన్న ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిద్దవటం మహిళా శక్తి భవనంలో ఎంపిపి జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయనకు ఎంపిడిఒ జవహర్‌బాబు స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పలు శాఖల అధికారులు 90 రోజుల ప్రగతి నివేదికతో హాజరై శాఖల పనితీరును వివరించారు. అనంతరం ఉపాధి హామీ పనులపై ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సభలు పెట్టి కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని పేర్కొన్నారు. పి. కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించడం లేదని సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి సభ దృష్టికి తీసుకెళ్లారు. తరచూ రాత్రి వేళల్లో విద్యుత్ కోత విధించడంపై పలువురు సర్పంచులు ఎమ్మెల్యేకు వివరించారు. నేకనాపురం గ్రామంలో ప్రజలకు రేషన్‌కు అందడం లేదని స్థానిక ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. శాశ్వత పరిష్కారం కోసం పూర్తిగా రేషన్ అందేలా ఉన్నత అధికారులకు నివేదిక పంపామని తపశీల్దార్ లక్ష్మీదేవి తెలియజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి, జడ్‌పిటిసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

తపాలా శాఖలో వేడుకలు

కడప అర్బన్ : భారతీయ తపాల శాఖ వారి ఇండియా పోస్ట్ పెమెంట్స్ బ్యాంక్ కడప బ్రాంచి ప్రారంభమై సెప్టెంబర్ 1 నాటికి 5 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం తపాల శాఖలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కడప డివిజన్ ఏ ఎస్ పి విజయ భాస్కర్ మాట్లాడుతూ తపాల శాఖ కడప ఐపిపిబి ద్వారా బ్యాంకింగ్ సేవలను ఇతర బ్యాంకులకు దీటుగా మారుమూల ప్రాంతాలకు చేరవేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఐపిపిబి కడప బ్రాంచ్ ద్వారా 1.90 లక్షల సేవింగ్స్ అకౌంట్స్, ఎఇ పిఎస్, అకౌంట్స్ ద్వారా రూ.50 కోట్లు లబ్ధిదారులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. రూ .399 కే రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ప్రజలకు అందిస్తున్నామని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు తెలియచేశారు. కార్యక్రమంలో ఎఎస్‌పిలు విజయ్ భాస్కర్, భాస్కర్ రెడ్డి, హెడ్ పోస్ట్ మాస్టర్ సునీత దేవి, పుష్ప లత రెడ్డి, పి ఎల్ ఐ ఆఫీసర్ మునాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఖాజీపేట

యోగి వేమన యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన రిటైర్డ్ ప్రొఫెసర్ మూల మల్లికార్జునరెడ్డి శుక్రవారం మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డిని ఘనంగా సన్మానించారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మూల మల్లికార్జునరెడ్డి

ఈ సంద ర్భంగా మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి ఎమ్మెల్యే సహకరించారని తెలిపారు. తనపైన నమ్మకం ఉంచి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమించారన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తా మని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎపిఐఐసి డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగా ధరరెడ్డి, అంజనేయ కొట్టాల సర్పంచ్ రవిరెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ ముసగ్ హుస్సేన్, రాష్ట్ర తెలుగు భాష సంఘం సభ్యులు తవ్వా వెంక టయ్య, రచయిత జింకా సుబ్రహ్మణ్యం, వైసిపి నాయకులు రషీద్ పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం మండలాలకు సంబంధించి అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జమ్మల మడుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి రాజేశ్వరీదేవి తెలిపారు. ఈ నెల 8వతేదీ సాయంత్రం 5గంటల్లోపు దరఖాస్తులు జమ్మలమడుగు ఐసిడిఎస్ కార్యా లయంలో అందజేయాలని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తకు సంబం ధించి మైలవరం మండలం దొమ్మర నంద్యాల ఎస్సీ- బిసి(ఎ)కు కేటా యించారు. అంగన్వాడీ సహాయకురాలు సంబంధించి జమ్మలమడుగు పల గాడి వీధి- ఈడబ్ల్యుఎస్, జమ్మలమడుగు-11,12 వార్డులకు- బీసీ(డి), ఎస్.ఉప్పలపాడు-ఎస్సీ, దేవగుడి-1-బిసి(ఎ), పెద్దముడియం మండలంలో నెమల్లదిన్నె-బిసి (సి), పాలూరు-2, ఒసి, పెద్ద పసుపుల-4 -బిసి(ఇ) మైలవరం- ఒసి, దొమ్మరనంద్యాల-ఎస్టిలకు కేటాయించారు.

నిర్దేశించిన స్థలంలోనే వాహనాలు ఆపాలి

ప్రజాశక్తి - చక్రాయపేట

జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీగండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రావణమాస మూడవ శనివారం సందర్భంగా వాహనాల్లో భక్తులకు ఆర్‌కె వ్యాలీ సిఐ గోవిందరెడ్డి పలు సూచనలు చేశారు. భక్తుల అధిక సంఖ్యలో విచ్చేస్తున్న సందర్భంగా రాయచోటి నుంచి వచ్చే వాహనాలను ఇడుపులపాయ(వీరన్నగట్టుపల్లె) క్రాస్ వద్ద, రాయచోటి వైపు నుంచి వచ్చే వాహనాలను అద్దాలమర్రి క్రాస్ వద్ద ఆపాలని సూచించారు. ఈ విషయాన్ని వాహన దారులు గమనించి ప్రత్యామ్నాయ దారులు చూసుకుని పోలీసులకు సహకరించాలని సిఐ కోరారు.

62 'అభయహస్తం' పింఛన్లు మంజూరు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

అభయహస్తం పథకంలో భాగంగా మండలంలో 62 కొత్త పిం ఛన్లు మంజూరైనట్లు డిఆర్‌డిఎ ఎపిఎం మంజునాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 2009లో అభయహస్తం పథకంలో నమోదైన మహిళలకు సాధారణ పింఛన్‌తోపాటు అభయహస్తం పింఛన్ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతినెల రూ.500ఇస్తారని ఎపిఎం మంజునాథ్ తెలిపారు.

వైభవం.. శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన

పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల వెనుక భాగాన ఉన్న రింగు రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ భగవానుల నూతన మందిరాన్ని నిర్వాహకులు ఘనంగా ప్రారంభించారు. మూడు రోజులుగా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వ హిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీకృష్ణ భగవానుల విగ్రహాన్ని పట్టణంలో బ్రహ్మోత్సవంలా ఊరేగించిన అనంతరం మందిరంలో వేదపండి తుల ఆధ్వర్యంలో ప్రాణప్రతిష్ట చేశారు. కార్యక్ర మానికి పట్టణంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. పుణ్య నది జలాలతో శిఖర కళాశాలపై అభిషేకించారు.


శ్రీకృష్ణుని కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

కల్యాణం.. కమనీయం

విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని అర్చకులు వరదాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ తంతును వేదమంత్రాల నడుమ శాస్త్రోత్రంగా మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రజా సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పురపాలక చైర్మన్ డాక్టర్ వల్లపు వరప్రసాద్ పేర్కొన్నారు. వైఎస్ఆర పింఛన్ కానుక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎస్ హాఫీజ్, మునిసిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి పురపాలక సంఘానికి కొత్తగా మంజూరైన 395 పింఛన్ పుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కౌన్సిలర్ విజయ్‌కుమార్‌రెడ్డి, కో-ఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


పింఛను పుస్తకాలను పంపిణీ చేస్తున్న చైర్మన్ వరప్రసాద్

80 మందికి కొత్త పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల పట్టణానికి సంబంధించి 80 మందికి కొత్తగా పింఛన్ మంజూరైందని, ఆ పుస్తకాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్ర మంలో ఆయన అంద జేశారు. ప్రతి సచివాల యంలో కౌన్సిలర్ల సమ క్షంలో కొత్త పింఛన్ పంపిణీ చేస్తున్నట్లుగా మున్సిపల్ కమిషనర్ పగ డాల జగన్నాథ్ తెలిపారు. అదనంగా 102 కొత్త పింఛన్లు పరిశీలనలో ఉన్నాయన్నారు. వాటిని కూడా త్వరలో పంపిణీ చేస్తామన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ ఎరుకలరెడ్డి, ఆర్ఓ గంగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ పాల్గొన్నారు. 1వ కౌన్సిల్ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లను వార్డు ఇన్‌ఛార్జి ప్రశాంత్ లబ్ధిదారులకు అందించారు.

శాసన విజ్ఞానంలో మేటి పరిశోధకుడు 'శివలెంక'

ప్రజాశక్తి - కడప అర్బన్

రాయలసీమ శాసనాలపై ఉత్తమ పరిశోధనలు చేసి మరుగునపడిన అనేక చారిత్రకాంశాలను వెలుగులోకి తెచ్చిన మేటి పరిశోధకుడు ఆచార్య శివలెంక శ్రీరామచంద్రమూర్తి అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం శుక్రవారం శివలెంక శ్రీరామచంద్రమూర్తి సంస్మరణ సభను నిర్వహించింది. కార్యక్రమంలో ముందుగా ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి, యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, పరిశోధన కేంద్రం సిబ్బంది కలసి శివలెంక శ్రీరామచంద్రమూర్తి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి, పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు చింతకుంట శివారెడ్డి, భూతపురి గోపాలకృష్ణశాస్త్రి సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథపాలకులు జి.హరిభూషణ్ రావు, జూనియర్ అసిస్టెంట్లు, పాఠకులు పాల్గొన్నారు.

వేగంగా పైపులైన్ నిర్మాణ పనులు

- ప్రతి ఇంటికీ తాగునీరు అందించేలా చర్యలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన వాటర్ గ్రిడ్ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి.మండల పరిధిలోని 20 పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలకు ఫిల్టర్ చేసిన సురక్షిత నీటిని సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లింగాల మండలంలోని పార్నపల్లి సమీపంలోని చిత్రావతి రిజర్వాయర్ నుంచి నీటిని ఫిల్టర్ చేసి స్వచ్ఛత నీటిని బిదనంచర్ల సమీపంలోని భారీ జలాశయానికి తరలిస్తారు. అక్కడి నుంచి అన్ని గ్రామాలకు నీటిని సరఫరా చేయనున్నారు. ఇందుకోసం కిలోమీటర్ల మేర హెచ్‌డిపి పైపులైను, డిఐ పైపులైను పనులు జరుగుతున్నాయి. పైపులైను నిర్మాణ పనులు మండలంలో అన్ని గ్రామాల్లో జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే గ్రామాల్లో ఇంటి వద్ద ఉన్న కొళాయిలలోనే మంచినీటిని పొందే అవకాశం ఉందని ఎంపిడిఒ కృష్ణమూర్తి తెలిపారు.


భూమిలో పూడ్చడానికి సిద్ధం చేసిన పైపులు

అప్రకటిత కరెంట్ కోతలు.. అల్లాడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - చాపాడు

మూడు రోజులుగా అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజలను వేధి స్తున్నాయి. గత వేసవిలో, గత నెలలో విద్యుత్ కార్మికులు సమ్మె మినహా విద్యుత్ కోతలు చాలా వరకు తక్కువగా ఉండేవి. ప్రస్తుతం ఇష్టానుసారంగా విద్యుత్ కోతలను విధిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం సాయంత్రం వేళలో ఎక్కువగా కోత ఉంటోంది. గతంలో విద్యుత్ కోతలు విధిస్తే సంస్థల నుండి వినియోగదారులకు సెల్‌కు సమాచారం అందేది. ప్రస్తుతం అలాంటి ముం దస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. మూడు రోజు లుగా రాత్రి సమయంలో పూర్తిస్థాయిలో విద్యుత్ కోతలు విధిస్తున్నారు. ప్రతి రోజు గంట నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండడంలేదు. విద్యుత్ మోటర్లకు సంబంధించి ఎక్కువ సార్లు విద్యుత్ వస్తూపోతూ ఉండ డంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువసార్లు విద్యుత్ కోతలు ఏర్పడడంతో మోటర్లు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. నీటి పారుదల కూడా చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామా లలో మంచినీటి పథకాలకు నీరు సరిగా అందడం లేదు. పలు గ్రామాల్లో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, పిల్లలు, రోగులు ఇళ్లల్లో చాలా ఇక్కట్లు పడుతున్నారు. కరెంటు కోతలు ఇలా ఉంటే పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోతలు విధించవద్దని వేడుకుంటున్నారు.

దువ్వూరు : అన్నం తిననివ్వరు.. అర్ధరాత్రి అయినా పడుకోనివ్వరు.. రాత్రిపగలు తేడా లేకుండా కరెంటో రామచంద్రా అంటూ అల్లాడుతున్న దువ్వూరు మండల వాసులు. తీవ్ర వర్షాభావంతో ఇటీవల ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పులతో కరెంట్ కోతలు ఎక్కువయ్యాయి. ఇది ప్రజలకు ఉక్కబోతతోపాటు మరింత ఇబ్బందులు పెడుతున్నాయి. ఒకవైపు పగటి వేళల్లో పెరిగిన ఉష్ణోగ్రతలు, మరోవైపు రాత్రి వేళల్లో దోమలతో దండయాత్ర చేస్తున్నారు. ప్రజలు రోజంతా కూలీనాలీ చేసుకుని రాత్రికి ఇంటికి చేరుకొని కాస్త ప్రశాంతంగా అన్నం తిని పడుకుందామనుకుంటే పల్లెంలో అన్నం పెట్టేలోపే కరెంట్ కట్ చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ వేడిమికి, ఉక్కబోతకు అన్ని వయసుల వారు విలవిల్లాడుతున్నారు. సంబంధిత అధికారులు కరెంట్ కోతల్లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సకాలంలో విద్యుత్తు సరఫరా చేయాలి


విద్యుత్ డిఇ కార్యాలయం వద్ద బైఠాయించిన రైతులు

లింగాల : సమయాభావం పాటించకుండా ఇష్టానుసారంగా కరెంటు సరఫరా చేస్తున్నారని, సకాలంలో సరఫరా చేయాలని మండలంలోని తాతిఒడ్డిపల్లి, మురారి చింతల, ఎగువపల్లి, దిగువపల్లి, కోమనూతల గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. ఆ మేరకు శుక్రవారం పులివెందుల విద్యుత్ డిఇ కార్యాలయం ముందు రైతులు ఆందోళన చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం అరటి, వేరుశనగ, పత్తి వంటి పంటలు సాగులో ఉన్నాయన్నారు. ఎండ తీవ్రత కూడా ఎక్కువగా ఉందన్నారు. రైతులకు చెప్పిన సమయానికి నాణ్యమైన కరెంటును సరఫరా చేయాలన్నారు. ఇష్టాను సారంగా కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా సాగులో ఉన్న అరటి పంట పూర్తిగా దెబ్బతింటుందని వాపోయారు. విద్యుత్ అధికారులకు ఫోన్ చేస్తే సమాధానం చెప్పేవారు కరువయ్యారని రైతులు ఆందోళన వెలుబుచ్చారు.

సమాజ శ్రేయస్సే ఎల్ఐసి లక్ష్యం


మైదుకూరు : మాట్లాడుతున్న మేనేజర్ జయసింహ


ప్రజాశక్తి - చాపాడు

సమాజ శ్రేయస్సే ఎల్ఐసి లక్ష్యంగా పనిచేస్తోందని ఎల్ఐసి మైదుకూరు ఎస్ఒ (శాటిలైట్ ఆఫీస్) మేనేజర్ జె జయసింహ పేర్కొన్నారు. ఎల్ఐసి వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం ఎస్ఒలో జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎల్ఐసి ప్రజల ద్వారా సేకరించిన డబ్బును ప్రజాసంక్షేమం కోసం అందిస్తుందన్నారు. ఆ డబ్బును ప్రాజెక్టుల నిర్మాణానికి, రైల్వే రంగంలో అభి వృద్ధి ప్రణాళికకు, విద్యుత్తు, రోడ్డు నిర్మాణ రంగానికి, బ్యాంకింగ్ రంగ ప్రయో జనాలకు పెట్టుబడులను అందిస్తుందని వివరించారు. అనేక సేవా కార్యక్ర మాలను ముందుకు తీసుకోపోతుందని తెలిపారు. విద్యారంగ తోడ్పాటు కోసం విద్యార్థులకు ఉపకార వేతనాలు, తరగతి గదుల నిర్మాణం, మౌలిక సౌకర్యాల కల్పనతో ముందుకు పోతుందన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థలు క్లైమ్‌ల విషయంలో 99 శాతంపైగానే పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. పాలసీదారులకు సేవలందించడంలో ముందు వరుసలో ఉంటుం దన్నారు. కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్లు సాదక్, మధుసూదన్‌రెడ్డి, సురేష్, ప్రియాంక, లియాఫీ నాయకులు, ఏజెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) 67 వసంతాల సంస్థ అని ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ శ్రీనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఐసి వార్షికోత్సవాన్ని స్థానిక బ్రాంచ్‌లో శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సం దర్భంగా మేనేజర్ మాట్లా డుతూ భారత దేశంలోని ప్రభుత్వ జీవిత బీమా దిగ్గజమైన ఎల్ఐసి అం టేనే ప్రజలకు ఎంతో నమ్మకమన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిం చడంలో ఎల్ఐసికి సాటి లేదన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రారంభించిన మొట్టమొదటి ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ అని తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకు ప్రజలకు ఎంతో విలువైన సేవలు అందిస్తూ ప్రజల నమ్మకంతో దినదినాభివృద్ధి చెందుతూ దేశంలోనే అత్యున్నతస్థానంలో ఉందన్నారు. అనంతరం ఎబిఎం కృష్ణారెడ్డి, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, ఉద్యోగులు ఎల్ఐసి సేవలను కొనియాడారు. అనంతరం తొలి ఖాతాదారుడికి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు వెంకటసుబ్బయ్య, సుధాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నరసింహులు, డిఒలు నాగ శేఖర్‌రావు, రామకిషోర్, ఆదినారాయణ, ఉద్యోగులు, ఖాతాదారులు, ఏజెంట్లు, ప్రజలు పాల్గొన్నారు.


జమ్మలమడుగులో జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

అరాచక పాలనకు చరమగీతం పాడాలి


పుట్టా సుధాకర్ యాదవ్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - చాపాడు

రాష్ట్రంలో పెరిగిపోతున్న అరాచక పాలనకు చరమగీతం పాడా లని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం సిద్దారెడ్డిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 రోజులపాటు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం అభివృద్ధి మరిచిపోయి రాష్ట్రాన్ని అథోగతిపాల్జేశారన్నారు. నిత్య వసర సరుకుల ధరలు విపరీతంగా పెంచారని తెలిపారు. అన్యాయంగా కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు కనిపి స్తోందని, రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని పుట్టా ఆశా భావం వ్యక్తం చేశారు. సిద్ధారెడ్డిపల్లిలో కామా హరికృష్ణారెడ్డి స్వచ్ఛందంగా వచ్చి గ్రామానికి రావాలని ఆహ్వానించారన్నారు. కార్య క్రమంలో టిడిపి మం డల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి మాజీ మండల శాఖ అధ్యక్షులు వైవి సుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి మేకల బాబు, ఉమాకాంత్, టిడిపి మండల నాయకులు నారపరెడ్డి, సుదర్శన్, శ్రీను, గ్రామ నాయకులు సుబ్బారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - వేంపల్లె

జిల్లాలో పర్యటించనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ వి.విజయ్‌రామరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కడప ఎయిర్ పోర్ట్, ఇడుపులపాయ ఎస్టేట్‌లో హెలిప్యాడ్, వైఎస్ఆర్ ఘాట్ ప్రాంగాణాలను కలెక్టర్, ఎస్పి అన్బురాజన్, జెసి గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్ పరిశీలించారు. ముందుగా కడప ఎయిర్‌పోర్ట్ నుండి ప్రారంభమైన ఏఎస్ఎల్ కాన్వాయ్ కడప-పులి వెందుల-వేంపల్లె రోడ్డు మార్గం ద్వారా ఇడుపులపాయ చేరు కుంది. అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్‌లో హెలిప్యాడ్, వైఎస్ఆర్ ఘాట్, ముఖ్యమంత్రి బస చేసే గెస్టుహౌస్ ప్రాంగ ణాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇడుపులపాయ ఎస్టేట్, ముఖ్యమంత్రి పర్యటనలో ఉన్న వారందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రొటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. శనివారం గండి క్షేత్ర వారాలను దృష్టిలో ఉంచుకొని పార్కింగ్ అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముం దస్తుగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికా రులను ఆదేశించారు. కార్యక్ర మంలో పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, పులివెందుల ఆర్‌డిఒ వెంకటేశం, జమ్మల మడుగు ఆర్‌డిఒ శ్రీనివాసులు, డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, జడ్పీ సిఇఒ సుధాకర్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి మల్లికార్జున, విద్యుత్, ఆర్అండ్‌బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాట్లును పరిశీలిస్తున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

చిలేకాంపల్లెలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని చిలేకాంపల్లెలో శుక్రవారం గ్రామ వనంలో ఉన్న టూరిజం డైరెక్టర్ బెల్లం ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఏర్పాటు చేసిన తేనెటీ విందులో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డితో పాటు లక్కిరెడ్డిపల్లె ఎంపిపి సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. వైసిపి కార్యకర్త బెల్లం కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన సమాధి వద్ద శ్రీకాంత్‌రెడ్డి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


కృష్ణారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

విధి నిర్వహణలో విఆర్ఎ మృతి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని బద్రిపల్లె విఆర్ఎ బండి పుల్లయ్య (47) శుక్రవారం విధి నిర్వహణ ఉండగా మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. తోటి సిబ్బంది అందించిన వివరాల ప్రకారం.. తహశీల్దార్ కార్యాల యంలో ఉండగా పుల్లయ్య ఒక్కసారిగా కుప్పకూలి పోవడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రొద్దు టూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఆయన మృతి తోటి సిబ్బందిని కలిచివేసింది. తహశీల్దార్ సుభాని, రెవెన్యూ సిబ్బంది మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. పులయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని తహశీల్దార్ హామీ ఇచ్చారు.


పుల్లయ్య మృతదేహం

ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులు

ప్రజాశక్తి - చక్రాయపేట

ప్రయి వేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొన సాగుతున్నాయని ఎంఇఒ జి రామచంద్రారెడ్డి తెలిపారు. మారేళ్ళ మడక ప్రాథమి కోన్నత పాఠశాలలో శుక్రవారం అదే గ్రామానికి చెందిన రఘునాథ్‌రెడ్డి సతీమణి బొజ్జ ధనమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆ పాఠశాల విద్యార్థులకు పలక, బలపం, నోట్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం బదిలీ అయిన వెంకటేశులు ఉపాధ్యాయుడికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం ఎంఈఒ మాట్లాడుతూ అటు రాష్ట్ర ప్రభుత్వం గానీ, ఇటు గ్రామ పెద్దలుకానీ విద్యార్థులకు కనీస సదుపాయాలతోపాటు ఆర్థికసాయం అందజేయడం చాలా ఆనంద దాయకమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భోగేశ్వరయ్య, ప్రకాశంరెడ్డి, శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి, డాక్టర్ ఓబుల్‌రెడ్డి, సుగుణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఇఒ

దోమల నియంత్రణ మనందరి బాధ్యత

ప్రజాశక్తి - లింగాల

దోమల నియంత్రణను అందరూ బాధ్యతగా తీసుకోవాలని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సూచించారు. లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుభాషిని ఆధ్వర్యంలో శుక్రవారం డెంగీ వ్యాధి గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిద్దయ్య మాట్లా డుతూ దోమకాటు వల్ల మలేరియా, డెంగీ, మెదడు వాపు వ్యాధి వంటివి వ్యాప్తి చెందుతాయన్నారు. దోమలు వృద్ధి చెందకుండా, కుట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ శివరాం, సూపర్వైజర్ ఆసియా బేగం, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న వైఎస్ షర్మిల

పిల్లలకు వైఎస్ షర్మిల ఆప్యాయ పలకరింపు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని భాకరాపురంలో అనాథ చిన్నారుల కోసం వైయస్ షర్మిల స్థాపించిన జీసస్ చారిటబుల్ ట్రస్ట్‌లోని చిన్నారులను ఆమె ఆప్యాయంగా పలు కరించారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా షర్మిల శనివారం ఇడుపులపాయ పర్యటనలో భాగంగా శుక్రవారం పులివెందులకు చేరుకున్నారు. ఈ సం దర్భంగా చిన్నారులను ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని ట్రస్ట్ సభ్యులకు సూచించారు. అక్కడే ఉన్న వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె అభిమానులు భారీగా తరలివచ్చారు.

ఇడుపులపాయలో ఏర్పాట్లు కట్టుదిట్టం

వేంపల్లె : జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఇడుపులపాయకు వస్తుండడంతో జిల్లా అధికారులు, పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురష్కరించుకొని సిఎం ఇడుపులపాయకు రానున్నారు. పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇడుపులపాయలోని హెలీప్యాడ్, వైఎస్ఆర్ ఘాట్, అతిథిగృహం ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. అనుమతి లేని వారిని ఏ ఒక్కరిని లోనికి అను మతించకుండా చర్యలు చేపట్టారు.